క్లుప్తంగా

నేడు అవలింగిలో ఆరోగ్య సురక్ష

సారవకోట: మండలంలోని అవలింగి సచివాలయం పరిధిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రాంబాబు సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమాలు మే నెల వరకు ఉంటాయన్నారు. ఆయా సచివాలయాల పరిధిలో ఉన్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడు బెలమాంలో..

ఆమదాలవలస రూరల్: మండలంలో బెలమాం గ్రామ సచివాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మెరుగైన వైద్య సేవల కోసం ఇతర ఆస్పత్రులకు రిఫర్ చేయడం జరుగుతుందన్నారు.

ప్రతిభా పరీక్షకు విశేష స్పందన

జలుమూరు: ప్రతిభ గల విద్యార్థులకు చేయూత ఇచ్చేందుకు ప్రతీ ఏడాది గొండు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతిభా పరీక్షలు నిర్వహిస్తున్నామని ఫౌండర్, చైర్మన్ గొండు శ్రీధర్ అన్నారు. లింగన్నాయడుపేట ప్రాథమిక పాఠశాలలో గొండు ప్రణీతి జయంతి సందర్భంగా సోమవారం ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. విజేతలకు ఈ నెల 17న బహుమతులు అందిస్తామని శ్రీధర్ తెలిపారు. వివిధ పాఠశాలలు నుంచి హాజరైన 400 మంది విద్యార్థులకు ధృవపత్రాలు అందజేశారు.

యువశక్తితో సామాజిక ఉన్నతి

సరుబుజ్జిలి: దేశంలోని యువశక్తి భారతదేశ వికాసానికి, సామాజిక ఉన్నతికి దోహదపడుతుందని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.భూషణరావు తెలిపారు. శారదారామకృష్ణ సేవాసమితి సారథ్యంలో జాతీయ వారోత్సవాల్లో భాగంగా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవ కన్వీనర్ మండపల్లి రామకృష్ణారావు, ఎన్ఎస్ఎస్ పీఓ రమేష్‌సాహు, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు కంబకాయలో గడపగడపకు మన ప్రభుత్వం

నరసన్నపేట: మండలంలోని కంబకాయలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7.30 గంటలకు వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

లైఫ్ సర్టిఫికెట్ల కోసం ప్రత్యేక కౌంటర్

ఆమదాలవలస: పెన్షనర్లు ఈ ఏడాది ఫిబ్రవరి 29వ తేదీలోగా లైఫ్ సర్టిఫికెట్లు (జీవన ప్రమాణ ధ్రువపత్రాలు) సమర్పించేందుకు ఆమదాలవలస ఎస్టీఓ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని పెన్షనర్ల సంఘం ప్రధాన కార్యాదర్శి బొడ్డేపల్లి జనార్దనరావు కోరారు. ఎస్టీఓ ఎస్.సువర్ణరాజును సోమవారం కలిసి వినతిపత్రాన్ని అందించారు. దీనిపై స్పందించిన ఎస్టీఓ.. ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తామని, దీన్ని పెన్షనర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంఘం కోశాధికారి హెచ్.వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

15 మద్యం సీసాలు స్వాధీనం

మెళియాపుట్టి: మండలంలోని వసుందర చెక్ పోస్టు వద్ద సోమవారం సాయంత్రం 15 మద్యం బాటిళ్లు తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై రాజేష్ తెలిపారు. ఆంధ్రా–ఒడిశా సరిహద్దులో తనిఖీలు నిర్వహించామన్నారు. నందిగాం మండలం అన్నారం గ్రామానికి చెందిన మురళీకృష్ణ ఒడిశా నుంచి ఆంధ్రాకు అక్రమంగా మద్యం తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

చెకుముకి పోటీల్లో ప్రతిభ

బూర్జ: మండలంలోని ఓవీపేట మోడల్ స్కూల్‌లో మండల స్థాయి చెకుముకి పోటీల్లో ముగ్గురు విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసరావు సోమవారం తెలియజేశారు. ప్రథమ స్థానంలో జి.యశశ్విని (10వ తరగతి), వి.సృజన (9వ తరగతి), జి.హర్షవర్ధన్ (8వ తరగతి) నిలిచారు. వీరిని జిల్లా స్థాయిలో పోటీలకు పంపిస్తామన్నారు. విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

సికిల్ సెల్ ఎనీమియాపై అవగాహన

బూర్జ: సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి పట్ల గ్రామాల్లో అవగాహన కల్పించాలని బూర్జ పీహెచ్‌సీ వైద్యాధికారి ఐ. పావని అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఎంపీడీఓ ఎం.రవీంద్రబాబు ఆధ్వర్యంలో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. జాగ్రత్తలు పాటిస్తే వ్యాధి పట్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఏపీఎం పి.బాబూరావు, ఎంఈఓ బి.ధనుంజయరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సరుబుజ్జిలి: మండలంలోని వెన్నెలవలస, బక్కిరిపేట, శ్రీరాంవలస, సందిగూడ గ్రామాల్లో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్ధారణ తనిఖీలు సోమవారం చేపట్టారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో ఎంపీడీఓ మురళీమోహన్‌కుమార్ సమీక్ష నిర్వహించారు. తనిఖీల్లో పాజిట్ వచ్చినవారికి శ్రీకాకుళం సర్వజన ఆస్పత్రికి రిఫర్ చేస్తామని వైద్యాధికారులు సంతోష్‌కుమార్, సాహితీ ప్రియాంక వెల్లడించారు. వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రగతి బాటలు

• నాడు అధ్వానం... నేడు సుందరం • రహదారులకు మహర్దశ



కణుగులవలస- ముద్దాడపేట పంచాయతీరాజ్ రోడ్డు దుస్థితి



సుందరంగా రూపుదిద్దుకున్న కణుగులవలస- ముద్దాడపేట పంచాయతీరాజ్ రోడ్డు

ఆమదాలవలస రూరల్: గ్రామీణ ప్రాంతాల వాసులు ప్రయాణం చేయాలంటేనే హడలిపోయే రోజులు గతంలో ఉండేవి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూనే.. మరోవైపు అభివృద్ధిపై దృష్టిసారించడంతో రోడ్లు సైతం నేడు బాగుపడ్డాయి. ఎన్నో ఏళ్లుగా అధ్వానంగా ఉన్న ప్రధాన, గ్రామీణ రహదారులు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో సుందరంగా తయారయ్యాయి.

అభివృద్ధికి చిరునామా ఆమదాలవలస



కణుగులవలస రోడ్డు నిర్మాణం పూర్తి చేయడంతో 20 గ్రామాల ప్రజలకు కష్టాలు తీరాయి. గత టీడీపీ పాలనలో నాగావళి నదిపై బ్రిడ్జి నిర్మించి కణుగులవలస రోడ్డును పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు తప్ప.. ఎటువంటి పనులు జరగలేదు. ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనలో కణుగులవలస రోడ్డు పూర్తి చేశారు.

– బొడ్డేపల్లి నిరంజన్, కణుగులవలస, ఆమదాలవలస మండలం

గతుకుల రోడ్డుకు మోక్షం



మా గ్రామం నుంచి రొట్టవలసకు వెళ్లాంటే గతుకుల రోడ్డుతో తీవ్ర ఇబ్బందులు పడేవాళ్లం. నాలుగు కిలో మీటర్ల ప్రయాణానికి గంట సమయం పట్టేది. వైద్య సదుపాయాలు పొందడానికి చాలా కష్టంగా మారేది. అలాంటి రోడ్డును వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కొత్తగా బీటీ రోడ్డు వేయడం వల్ల అతి తక్కువ సమయంలో సుఖవంతంగా ప్రయాణం చేయగలుగుతున్నాం. రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, స్పీకర్ తమ్మినేని సీతారాంకి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

– కిల్లి నర్సింగరావు, పురుషోత్తపురం, సరుబుజ్జిలి మండలం

ఆమదాలవలస నియోజకవర్గంలో పూర్తయిన రోడ్ల వివరాలు

మండలం	రోడ్డు పేరు	వ్యయం	కిలో మీటర్లు
బూర్జ	కొల్లివలస-పెద్దపేట	రూ.2కోట్లు	24
సరుబుజ్జిలి	రొట్టవలస- ఎల్ఎన్‌పేట	రూ.1.50కోట్లు	20
ఆమదాలవలస	తిమ్మాపురం-కొల్లివలస జంక్షన్	రూ.1.50కోట్లు	10
సరుబుజ్జిలి	రొట్టవలస-చెవ్వాకులపేట	రూ. 1.50కోట్లు	10
ఆమదాలవలస	కొత్తవలస-గుత్తావిల్లి	రూ.2కోట్లు	10
ఆమదాలవలస	చీమలవలస-నెల్లిపర్తి	రూ.1.40కోట్లు	7
ఆమదాలవలస	తిమ్మాపురం-రైల్వే బ్రిడ్జి	రూ.75లక్షలు	6
ఆమదాలవలస	కృష్ణాపురం-రొట్టవలస	రూ.1.50కోట్లు	10
పొందూరు	రైల్వేస్టేషన్-కావలి	రూ.2కోట్లు	20
పొందూరు	దళ్లవలస-పెనుబర్తి	రూ. 1 కోటి	10
పొందూరు	వాలిపల్లిపేట-పిల్లలవలస	రూ. 7 కోట్లు	8
ఆమదాలవలస	కణుగులవలస-ముద్దాడపేట	రూ.3.63కోట్లు	10
ఇతర రోడ్ల పనులు	సీసీ రోడ్లు	రూ. 24 కోట్లు	--

గడపగడపకూ సంక్షేమ ఫలాలు


కోన సింహాద్రిపేటలో గడపగడపకు కార్యక్రమం నిర్వహిస్తోన్న కృష్ణదాస్ తదితరులు

• నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

జలుమూరు: సంక్షేమ పథకాలు, అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. జలుమూరు పంచాయతీలోని కోనసింహాద్రిపేట, నామాలుపేట, కిల్లివానిపేటల్లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ ఫలాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అన్ని వర్గాల ప్రజలు సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని దీవించాలని కోరారు. నామాలపేటలో రోడ్డు, కిల్లివానిపేట దాటేందుకు కూర్మనాథపురం కాలవపై వంతెన ఏర్పాటు చేయాలని, ఇంటింటికీ కుళాయిలు, సీసీ రోడ్లు వేయాలని ఎమ్మెల్యేను సర్పంచ్ ఇప్పిలి దుర్గ, వైఎస్సార్‌సీపీ నాయకులు కోన దామోదరరావు, బాలకృష్ణ కోరారు.

దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ.. గడపగడపకు నిధులతో వెంటనే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వైస్‌ఎంపీపీలు డోల నాగరత్నం, తంగి మురళీకృష్ణ, పార్టీ సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ, కోలా వరప్రసాద్, తిరుపతిరావు మండల పార్టీ అధ్యక్షుడు కనుసు సీతారాం, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దామ మన్మధరావు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు బుక్కా లక్ష్మణరావు, సోషల్ మీడియా కన్వీనర్ కరణం గణపతి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి

ఆమదాలవలస: రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలతో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థిక సమృద్ధి సాధించాలని మెప్మా జిల్లా సంస్థాగత బలోపేత నిపుణులు బి.రామారావు అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఆర్పీలకు మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వయం సహాయక సంఘాలు సంస్థాగతంగా బలోపేతం అయినప్పుడే సుస్థిర అభివృద్ధి సాధించగలరని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి పెద్దఎత్తున తోడ్పాటును అందిస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకుల ద్వారా అధిక మొత్తంలో రుణసౌకర్యం కల్పించడం, వడ్డీ, ఆసరా (రుణమాఫీ), స్వయం ఉపాధి కల్పనకు అదనపు రుణ ప్రోత్సాహం కల్పించడం జరుగుతోందన్నారు. వీటితోపాటు జగనన్న మహిళా మార్టులు, పట్టణ ప్రగతి యూనిట్లు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను సంఘ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. బ్యాంకు లింకేజీ, జీవనోపాథుల, సామాజిక భద్రత బలోపేత నిపుణులు ఎస్.వెంకటరావు, బి.భాస్కరరావు, వి.విజయకుమారి, స్థానిక సిబ్బంది రాజేష్ కుమార్, నాగమణి, అమ్మినాయుడు పాల్గొన్నారు.

సంప్రదాయంగా..
సంక్రాంతి సంబరాలు


జలుమూరు: చల్లవానిపేట ఉన్నత పాఠశాలలో సందడి..

ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. పాఠశాలల ఆవరణలు రంగవల్లులతో అందంగా ముస్తాబయ్యాయి. ఉపాధ్యాయులు విద్యార్థులతో భోగిమంటలు వేయించి, పతంగులు ఎగురవేశారు. పండగ విశిష్టతను వివరించి, భావితరాలకు మన సంస్కృతీ, సంప్రదాయాలు అందించాలన్నారు. చిన్నారుల డూడూ బసవన్న, హరిదాసు వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

– సాక్షి నెట్‌వర్క్


హిరమండలం: కిట్టలపాడులో వివిధ వేషాధారణల్లో విద్యార్థులు


పాతపట్నం: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భోగిమంటలు, హరిదాసు, గంగిరెద్దుల వేషధారణలు


జలుమూరు: రావిపాడులో హరిదాసు వేషధారణలో చిన్నారి


కొత్తూరు: గులివిందలపేట ఎంపీపీ పాఠశాలలో సంప్రదాయ దుస్తులతో విద్యార్థులు


పొందూరు: తాడివలసలో భోగి మంట వేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు


ఆమదాలవలస: పట్టణంలోని గేటు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో భోగి మంట


హిరమండలం: సవర చొర్లంగిలో 80 అడుగుల భోగి పిడకలతో విద్యార్థులు

ప్రకృతి వ్యవసాయంతో మేలు

జలుమూరు: ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేసే పంటల వల్ల ఆరోగ్యం కలుగుతుందని, నాణ్యమైన ఉత్పత్తులు సాధించగలమని ప్రకృతి వ్యవసాయం ఐసీఆర్టీ పట్ట అమరావతి అన్నారు. మండలంలోని ఐకేపీ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసిన కూరగాయలు సోమవారం విక్రయించారు. వెలుగు సిబ్బంది ఉన్నారు.

ఎల్.ఎన్.పేటలో..

ఎల్.ఎన్.పేట: ప్రకృతి వ్యవసాయ సాగు పద్ధతుల ద్వారా పండించిన పంట దిగుబడులను మండల పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేసి విక్రయాలను చేపట్టినట్లు ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్‌చార్జ్ బి.లలిత తెలిపారు. రసాయన ఎరువులు, పురుగు మందులు వినియోగించకుండా పండించిన పంట దిగుబడుల వల్ల ఆరోగ్యపరమైన సమస్యలు ఉండవన్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

హిరమండలంలో..

హిరమండలం: ప్రకృతి వ్యవసాయం పంటల ద్వారా సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రాములమ్మ అన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిన కూరగాయలను సోమవారం విక్రయించారు.


నరసన్నపేట: పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

అర్హతే ప్రామాణికం

• పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి


ఎల్.ఎన్.పేట: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

నరసన్నపేట: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోందని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సోమవారం పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడిచిన నాలుగున్నరేళ్లలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామన్నారు. నరసన్నపేట మండలంలో 10,850 మందికి పింఛన్లు అందజేస్తున్నామని తెలిపారు. ఎంపీపీ ఆరంగి మురళి, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, జెడ్పీటీసీ చింతు అన్నపూర్ణ, పార్టీ నాయకులు లుకలాపు రవి, బార్ల వేణుగోపాలరావు, పుట్టా ఆదిలక్ష్మి, పాట్నూరు సాయి ప్రసాద్, పతివాడ గిరీశ్వరరావు, వాన గోవిందరావు, నరసన్నపేట సర్పంచ్ బూరల్లి శంకర్, పీఏసీఎస్ అధ్యక్షుడు పొన్నాన దాలినాయుడు, పార్టీ నాయకుడు సురంగి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

డొంకలబడవంజలో

ఎల్.ఎన్.పేట: వైఎస్సార్ భరోసా పెన్షన్ కానుక పెంపుతో పేదలకు ఆర్థిక భరోసా లభిస్తోందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని డొంకలబడవంజలో సోమవారం పింఛన్లను పంపిణీ చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల ప్రెసిడెంట్ పెనుమజ్జి విష్ణుమూర్తి, పీఏసీఎస్ అధ్యక్షుడు కొల్ల కృష్ణ, ఎంపీడీఓ ఆర్.కాశీప్రసాద్, ఈఓపీఆర్డీ పద్మజ, పార్టీ నాయకులు రెడ్డి రామారావు, ముగడ దివాకర్, కింతలి చిరంజీవి, ఎర్ర జనార్దన, బలగ గోవిందరావు, రెడ్డి సీతారాం,కొల్ల రాము తదితరులు పాల్గొన్నారు.

దాశరదీపురంలో..

కొత్తూరు: దాశరదీపురంలో పింఛన్లను ఎమ్మెల్యే రెడ్డి శాంతి పంపిణీ చేశారు. సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎంపీడీఓ ఎం.పావని, పంచాయతీ కార్యదర్శి రమణ, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, మండల కార్యదర్శి గెదేల వాసు, మఠం పూర్ణ, ఎంపీటీసీ సభ్యుడు వనుము లక్ష్మీనారాయణ, గ్రామ సచివాలయం మండల కన్వీనర్ గండివలస ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్.ఎస్.మనుగులో

పాతపట్నం: ఎస్.ఎస్.మనుగులో పింఛన్లను ఎమ్మెల్యే రెడ్డి శాంతి పంపిణీ చేశారు. పింఛన్‌దారులతో కలిసి సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. డీటీ బి.ప్రసాదరావు, ఈఓపీఆర్డీ కృష్ణారావు, సచివాలయ మండల కన్వీనర్ వై.సూర్యం, సర్పంచ్‌లు సవర ఆనంద్, మురళీ, సింధు, నీలయ్య తదితరులు పాల్గొన్నారు.

రట్టిణిలో..

మెళియాపుట్టి: రట్టిణిలో పింఛన్లను ఎమ్మెల్యే రెడ్డి శాంతి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

గులుమూరులో..

హిరమండలం: గులుమూరు సచివాలయం పరిధిలో పెన్షన్ కానుక పెంపు వేడుకల్లో ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాల్గొన్నారు. సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎంపీడీఓ బి.శైలజ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మీసాల వెంకట రామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు..

ఆమదాలవలస రూరల్: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పింఛన్లను సోమవారం పంపిణీ చేశారు. ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, ఈఓపీఆర్డీ గోవిందరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, డీసీసీబీ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, సర్పంచ్‌లు ఎన్ని రామచంద్రరావు, కణుగుల కిశోర్, తిర్లంగి రామారావు, గురుగుబెల్లి నీలారావు, మొండేటి కూర్మారావు, సోమరాజు తేజేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ధర్మలక్ష్మీపురంలో..

సారవకోట: మండలంలోని ధర్మలక్ష్మీపురం సచివాలయ పరిధిలో కొత్తగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేశారు. సర్పంచ్ జన్ని అనిరుద్రుడు, మాజీ సర్పంచ్ కాళ్ల సింహాచలం, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్.మురళి, లావన్న పాల్గొన్నారు.


ఆమదాలవలస రూరల్: పింఛన్లు పంపిణీ చేస్తున్న తమ్మినేని చిరంజీవినాగ్


మెళియాపుట్టి: రట్టిణిలో పింఛన్ల లబ్ధిదారులతో ఎమ్మెల్యే రెడ్డి శాంతి


సారవకోట: ధర్మలక్ష్మీపురంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

300 మంది విద్యార్థులకు దంత పరీక్షలు


దంత పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఆమదాలవలస: పట్టణంలోని భవిత పాఠశాలలో సోమవారం దంత వైద్య శిబిరం నిర్వహించారు. శ్రీసాయి డెంటల్ కళాశాలకు చెందిన వైద్యులు 300 మంది విద్యార్థులకు పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. దంత సంరక్షణకు సంబంధించి పలు సూచనలు చేశారు. పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వరరావు, కరస్పాండెంట్ సువ్వారి మురళీధరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.